జగనన్న సురక్షతో సమస్యల పరిష్కారం


ధ్రువీకరణ పత్రాలను అందిస్తున్న మున్సిపల్ చైర్మన్ గఫార్, నాయకులు


మోపాడులో సర్టిఫికెట్లు పంపిణీ చేస్తున్న ఎంపీపీ, ఎంపీడీవో, జెడ్పీటీసీ


పీసీపల్లి: పత్రాలు అందిస్తున్న నాయకులు, అధికారులు

పామూరు:

జగనన్న సురక్ష పథకం ద్వారా క్షేత్ర స్థాయిలో సులభతరంగా సమస్యలు పరిష్కారమవుతున్నాయని ఎంపీపీ గంగసాని లక్ష్మి, తహసీల్దార్ ఆవుల సురేష్, జెడ్పీటీసీ చప్పిడి సుబ్బయ్య, ఎంపీడీవో ఊట్ల శ్రీనివాసులు అన్నారు. మోపాడు, పడమటి కట్టకిందపల్లె సచివాలయాల పరిధిలో శుక్రవారం జగనన్న సురక్ష కార్యక్రమంలో భాగంగా ప్రజల నుంచి వచ్చిన దరఖాస్తులకు సంబంధించి 11 రకాల సర్టిఫికెట్లను వారు దరఖాస్తుదారులకు పంపిణీ చేశారు. అదేవిధంగా పామూరు, బలిజపాలెం సచివాలయాల పరిధిలో యాప్ నమోదు ప్రారంభించారు. వైఎస్సార్ సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి గంగసాని హుసేన్‌రెడ్డి, ఈవోఆర్డీ వి.బ్రహ్మానందరెడ్డి, కల్లూరి రామిరెడ్డి, వైస్ ఎంపీపీ పువ్వాడి రాంబాబు, యాదాలసాయి కిరణ్, నాయబ్‌రసూల్, చాంద్ బాషా, ఖాదర్ బాషా, గట్లా విజయభాస్కర్‌రెడ్డి, సర్పంచ్ చప్పిడి వరలక్ష్మి, చల్లా శివయ్య, యాటా రాఘవేంద్ర, మంచికంటి మధు, గోవిందయ్య, చల్లా సుబ్బారావు, నాయబ్‌రసూల్, గుర్రం వెంకటేశ్వర్లు, సూరిపోగు మాల్యాద్రి పాల్గొన్నారు.

వెలిగండ్ల: సంక్షేమ పథకాలు అమల్లో ప్రభుత్వం ముందంజలో ఉందని రెడ్డి కార్పొరేషన్ రాష్ట్ర చైర్మన్ చింతలచెరువు సత్యనారాయణరెడ్డి అన్నారు. రామగోపాలపురం, కంకణంపాడు గ్రామ సచివాలయాల్లో శుక్రవారం సర్టిఫికెట్లు పంపిణీ చేశారు. జెడ్పీటీసీ సభ్యులు గుంటక తిరుపతిరెడ్డి, ఎంపీడీఓ టి. సుకుమార్, తహసీల్దార్ చిలకల నాగార్జునరెడ్డి, సర్పంచులు బొబ్బా తిరుపతమ్మ, వేమవరపు విమలమ్మ, గజ్జల నాగేశ్వరరావు, వైస్ ఎంపీపీలు వై. భారతి యాదవ్, తాతపూడి మేరిపుష్ప, సచివాలయ మండల కన్వీనర్ పొల్లా సుబ్రహ్మణ్యం, మండల కన్వీనర్ గజ్జల వెంకటరెడ్డి, వెలిగండ్ల ఎంపీటీసీ సభ్యులు చిలకల వెంకటేశ్వరరెడ్డి, కంకణంపాడు ఎంపీటీసీ సభ్యులు రొండా రమణమ్మ, హుస్సేన్‌పురం ఎంపీటీసీ జనార్దన్ రెడ్డి, వైఎస్సార్‌సీపీ మండల నాయకులు వై. నాగూర్ యాదవ్, టి. దేవసహాయం, బొబ్బా రమణారెడ్డి, కె. వెంకట్రామయ్య, బొబ్బా వెంకటరెడ్డి, యెలికె నారాయణ, గోనా జేమ్సు, సింగిల్‌విండో చైర్మన్ కాకర్ల వెంకటేశ్వర్లు, వెలిగండ్ల సర్పంచ్ టి. సురేష్‌బాబు, బీసీ సెల్ నాయకులు యెలికె రమణయ్య పాల్గొన్నారు.

హనుమంతునిపాడు: ఎంపీపీ గాయం సావిత్రి ఆధ్వర్యంలో శుక్రవారం తిమ్మారెడ్డిపల్లి, కొండారెడ్డిపల్లిలో జగనన్న సురక్ష కార్యక్రమాలు నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ ప్రజా శ్రేయస్సే ధ్యేయంగా సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పరిపాలన సాగిస్తున్నారన్నారు. వివిధ రకాల సర్టిఫికెట్లు అందించారు. మాజీ ఎంపీపీ గాయం బలరామిరెడ్డి, మండల సచివాలయాల గ హసారథుల కన్వీనర్ మద్ది తిరుపతయ్య, వైస్ ఎంపీపీ రుద్రపాటి శోభ, శ్యామల సాంబిరెడ్డి, చెక్కారాము, షేక్ షరీఫ్, సర్పంచ్ కలుకూరి దేవకరుణమ్మ, కస్తాల బేబి, వేశపోగు గురుప్రసాదు, కార్యదర్శి క్రిష్టారెడ్డి, డేవిడ్, కె. రాజు, బాదుర్ల, కాశీమ్ పీరా, కుందురు నారాయణరెడ్డి, వెంకి, కస్తాల బాలాజీ, కలుకూరి చిన్న తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రంలో సంక్షేమ విప్లవం

పీసీపల్లి: రాష్ట్రంలో సంక్షేమ విప్లవం జరుగుతుందని ఎంపీపీ అత్యాల జపన్య తెలిపారు. శుక్రవారం మండల పరిధిలోని వరిమడుగు, వెంగళాయపల్లి గ్రామాల్లో జగనన్న సురక్ష కార్యక్రమం జరిగింది. సింగిల్ విండో అధ్యక్షులు పోలు జయరామిరెడ్డి, కన్వీనర్ గోపవరపు బొర్రారెడ్డి, సర్పంచ్ నరేంద్ర, ఎంపీటీసీ కొండారెడ్డి, సుదర్శనం, యేరువ నర్సింహం పాల్గొన్నారు.

కనిగిరి రూరల్: పట్టణంలోని 5,10వ సచివాలయాల్లో శుక్రవారం పత్రాల పంపిణీ కార్యక్రమం జరిగింది.ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ ఎస్‌కే అబ్దుల్ గఫార్, కమిషనర్ డీవీఎస్ నారాయణరావు, మాజీ మంత్రి ముక్కు కాశిరెడ్డి ప్రసంగించారు. వైస్ చైర్మన్ మాణిక్యరావు, కౌన్సిలర్లు పులి విజయలక్ష్మి, ఎస్‌కే జాస్మిన్, చొప్పరపు మాధవి, పార్టీ పట్టణ అధ్యక్షుడు రంగనాయకులరెడ్డి, యూత్ అధ్యక్షుడు డాక్టర్ ఎస్‌కే రసూల్, మేనేజర్ ప్రసాద్, పులి శ్రీనివాసులరెడ్డి, కన్వీనర్లు, గృహ సారథులు నాగూర్‌బీ, భారతి, తిరుపతయ్య పాల్గొన్నారు.

ఏ ఒక్క అర్హుడికీ అన్యాయం జరగకూడదు

ఏ ఒక్క అర్హుడికి అన్యాయం జరగకూడదనే ఉన్నత లక్ష్యంతో జగనన్న సురక్ష పథకం అమలు చేస్తున్నట్లు ఎంపీపీ దంతులూరి ప్రకాశం అన్నారు. చీర్లదిన్నె, ఏరువారిపల్లి సచివాలయాల్లో శుక్రవారం పత్రాలు అందించారు. ఎంపీటీసీ అట్లా రామచంద్రారెడ్డి, ఎంపీడీఓ జేవీబీ మల్లికార్జునరావు, తహసీల్దార్ యు. పుల్లారావు, ప్రత్యేక అధికారి గోపి చంద్, అట్లా రామచంద్రారెడ్డి, సర్పంచ్ దమ్ము వెంకటయ్య, సిద్దారెడ్డి, సీహెచ్ఓ నాగమునెమ్మ, ఫ్రాన్సిస్ బాబు, రహమత్ బాషా పాల్గొన్నారు.

కష్టాలు తప్పాయి



కుల ధ్రువ పత్రాల కోసం తహసీల్దార్ కార్యాలయం చుట్టూ తిరిగే కష్టాలు తప్పాయి. జగనన్న సురక్ష కార్యక్రమంలో కుల ధ్రువ పత్రాలు మా ఇద్దరి పిల్లలకు కావాలని వలంటీర్లకు దరఖాస్తులు ఇచ్చాము. రెండో రోజు జగనన్న సురక్ష కార్యక్రమంలో ధ్రువ పత్రాలు అందజేశారు. సంక్షేమ పథకాలు మా ఇంటికే వస్తున్నాయి. సీఎంకు మేము ఎంతో రుణపడి ఉంటాము.

– గొట్టిముక్కల భాస్కర్, తిమ్మారెడ్డిపల్లి పంచాయతీ వెంగపల్లి


కంకణంపాడులో సర్టిఫికెట్లు పంపిణీ చేస్తున్న ఆరెకటికె కార్పొరేషన్ రాష్ట్ర చైర్మన్ దాదా లక్ష్మీకుమారి


రామగోపాలపురంలో మాట్లాడుతున్న చింతలచెరువు సత్యనారాయణరెడ్డి

రేపు వరికూటి ఆధ్వర్యంలో నేత్ర వైద్య శిబిరం


నేత్ర వైద్య శిబిరం కరపత్రికను ఆవిష్కరిస్తున్న అశోక్‌బాబు

సింగరాయకొండ: వైఎస్సార్ జయంత్యుత్సవాలను పురస్కరించుకుని ఆదివారం స్థానిక ఏఆర్‌సీ అండ్ జీవీఆర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో వరికూటి మాలకొండయ్య, కోటమ్మ దంపతుల జ్ఞాపకార్థం ఉచిత నేత్ర వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు వైఎస్సార్ సీపీ కొండపి నియోజకవర్గ ఇన్‌చార్జి వరికూటి అశోక్‌బాబు పేర్కొన్నారు. శుక్రవారం సోమరాజుపల్లి పంచాయతీ కార్యాలయం వద్ద వైద్య శిబిరం కరపత్రికను ఆయన ఆవిష్కరించారు. ఉచితంగా నేత్ర పరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి కళ్లజోళ్లు పంపిణీ చేస్తారని తెలిపారు. శుక్లాల ఆపరేషన్లు అవసరమైన వారికి శంకర నేత్రాలయలో ఉచితంగా చేయిస్తామన్నారు. ప్రజాప్రతినిధులు, అధికారులు, పార్టీ నేతలు పాల్గొన్నారు.

150 మందికి వైద్య పరీక్షలు

హనుమంతునిపాడు: మండల పరిధి వేములపాడు పంచాయతీలో ఉడుముల హాస్పిటల్ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన వైద్య శిబిరంలో 150 మందికి పరీక్షలు నిర్వహించారు. ఎంపీపీ గాయం సావిత్రి ప్రారంభించారు. డాక్టర్ జీవన్ రెడ్డి, డాక్టర్ శ్రీనివాసులు, వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. మాజీ ఎంపీపీ గాయం బలరామిరెడ్డి, గ్రామ సర్పంచ్‌లు, మద్ది తిరుపతయ్య, శ్యామల సాంబిరెడ్డి, చెక్కారాము, శ్రీనివాసులురెడ్డి, వైఎస్ ఎంపీపీ కొదమల బెంజి పాల్గొన్నారు.

కదిరికి నారాయణస్వామి ఆరాధన ఆహ్వానం

సీఎస్‌పురం (పీసీపల్లి): మండల పరిధిలోని మిట్టపాలెం నారాయణస్వామి ఆలయంలో ఈ నెల 9 ఆరాధన మహోత్సవం ఘనంగా జరగనుంది. దీనికి కనిగిరి మాజీ ఎమ్మెల్యే, వైఎస్సార్ సీపీ నాయకులు కదిరి బాబూరావును ఆలయ చైర్మన్ ఆదినారాయణ కలసి ఆహ్వానపత్రికను అందించారు. కొమ్మినేని వెంకట్రావ్, గోను చంద్రశేఖర్‌రెడ్డి, చందలూరి కాశయ్య, నున్నా నారాయణ, పట్నం తిరుపతయ్య తదితరులు పాల్గొన్నారు.

యువకునికి కత్తి పోట్లు

కనిగిరి రూరల్: పాత కక్షల నేపథ్యంలో ఒకరు కత్తి పోట్లకు గురైన ఘటన శుక్రవారం రాత్రి కనిగిరిలో జరిగింది. పామూరు రోడ్డులో గల ఓ పార్టీ కార్యాలయం ఎదురుగా ఉన్న నాగార్జునను, బైక్ పై వచ్చిన మల్లికార్జున కత్తితో పొడిచాడు. వెలిగండ్ల మండలం గోకులానికి చెందిన నాగార్జున గత కొంత కాలంగా కనిగిరిలో ఉంటున్నాడు. కనిగిరి పట్టణం శంఖవరానికి చెందిన మల్లికార్జున కొద్ది రోజులగా కొత్తూరులో ఉంటున్నాడు. అయితే వీరిద్దరు స్నేహితులుగా తెలిసింది. నాగార్జునను మల్లికార్జున కత్తితో చేతిపై, తలపై, పొట్టపై సుమారు 8 చోట్ల పొడిచినట్లు తెలిసింది. మెరుగైన వైద్యం కోసం ఒంగోలుకు తరలించారు. దర్యాప్తు జరుపుతున్నట్లు సీఐ శివరామకృష్ణారెడ్డి తెలిపారు.

జగనన్న సురక్ష పేదలకు వరం

- వైఎస్సార్ సీపీ కొండపి నియోజకవర్గ ఇన్‌చార్జి అశోక్‌బాబు

సింగరాయకొండ: జగనన్న సురక్ష పథకం పేద ప్రజలకు వరమని వైఎస్సార్ సీపీ కొండపి నియోజకవర్గ ఇన్‌చార్జి వరికూటి అశోక్‌బాబు పేర్కొన్నారు. సింగరాయకొండ మండలంలోని సోమరాజుపల్లి, పాతసింగరాయకొండ, జరుగుమల్లి మండలంలోని ఎడ్లూరుపాడులో శుక్రవారం నిర్వహించిన జగనన్న సురక్ష కార్యక్రమంలో సర్టిఫికెట్లు అందజేశారు. దివ్యాంగురాలు పోట్లూరి సునీతకు ప్రభుత్వం నుంచి పింఛను మంజూరయ్యే వరకు తానే నగదు ఇస్తానని ప్రకటించి ఆమెకు రూ.3 వేలు అందజేశారు. జెడ్పీ వైస్ చైర్మన్ యన్నాబత్తిన అరుణ, సర్పంచ్ యన్నాబత్తిన సరోజ, ఎంపీడీఓ షేక్ జమీఉల్లా, తహశీల్దార్ సీహెచ్ ఉష, వైస్ ఎంపీపీ ఎస్.రవి కుమార్‌రెడ్డి, జేసీఎస్ కన్వీనర్ తన్నీరు సుబ్బారావు, జరుగుమల్లి మండలంలో ఎంపీడీఓ జలజాక్షి, తహసీల్దార్ ఎస్.ఉషారాణి, ఏఎస్ఓ సుబ్రహ్మణ్యం, ఈఓఆర్డీ ఎం.అంజలీదేవి, పల్లా అనూరాధ, జేసీఎస్ కన్వీనర్ తాటికొండ రామచంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

■ **టంగుటూరు:** మండలంలోని పొందూరు, తూర్పునాయుడుపాలెం సచివాలయాల్లో వరికూటి మాట్లాడారు. తహసీల్దార్ సంజీవరావు, ఎంపీడీఓ రత్నజ్యోతి, వైఎస్సార్ సీపీ జిల్లా ప్రచార విభాగం అధ్యక్షులు, మండల జేసీఎస్ కన్వీనర్ చింతపల్లి హరిబాబు తదితరులు పాల్గొన్నారు.

■ **మర్రిపూడి:** మండల పరిధిలోని కాకర్ల గ్రామంలో జగనన్న సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. తహసీల్దార్ కృష్ణారావు, ఈఓఆర్డీ నాగూర్‌వలి, మొల్లల శివరామిరెడ్డి, సర్పంచ్ మేళం శివన్నారాయణ పాల్గొన్నారు.

■ **పొన్నలూరు:** మండలంలోని ముండ్లమూరివారిపాలెం , బోగనంపాడులో సర్టిఫికెట్లు అందజేసినట్లు జెడ్పీటీసీ బెజవాడ వెంకటేశ్వర్లు తెలిపారు. ఎంపీపీ కొండాబత్తిన మాధవరావు వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ పల్నాటి వెంకటేశ్వరరెడ్డి, జేసీఎస్ మండల కన్వీనర్ పిల్లి తిరుపతిరెడ్డి, ఎంపీడీఓ కల్పన, ఈఓఆర్డీ నాగేశ్వరరావు, సర్పంచులు పాల్గొన్నారు.

■ **కొండపి:** మండలంలోని మూగచింతల సచివాలయం వద్ద జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించి లబ్ధిదారులకు సర్టిఫికెట్లు అందజేశారు.కొండపి జెడ్పీటీసీ మారెడ్డి అరుణకుమారి, తహసీల్దార్ నరసింగరావు, సర్పంచ్ పి.సూర్యనారాయణ, గ్రామ సచివాలయ కమిటీ కన్వీనర్ బచ్చల కోటే శ్వరరావు, ఆళ్ళ శ్రీనివాసరెడ్డి, గుర్రప్పడియ సర్పంచ్ ఆళ్ళ సుజాత పాల్గొన్నారు. కట్టావారిపాలెం సచివాలయంలో ఎంపీడీఓ రమణమూర్తి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో వైస్ ఎంపీపీ ఆర్. కోటరాజు తదితరులు పాల్గొన్నారు.


తూర్పునాయుడుపాలెంలో సర్టిఫికెట్ అందిస్తున్న వరికూటి అశోక్‌బాబు


లబ్ధిదారులకు ధ్రువీకరణ పత్రాలు అందజేస్తున్న తహసీల్దార్ కృష్ణారావు


ముండ్లమూరివారిపాలెంలో సర్టిఫికెట్ అందజేస్తున్న జెడ్పీటీసీ వెంకటేశ్వర్లు, అధికారులు


లబ్ధిదారులకు సర్టిఫికెట్ అందిస్తున్న కొండపి జెడ్పీటీసీ అరుణకుమారి

నీళ్లో రామచంద్రా..!

టంగుటూరు: కొండపి టీడీపీ ఎమ్మెల్యే డీబీవీ స్వామి స్వగ్రామం తూర్పు నాయుడుపాలెంలో 8 నెలలుగా తాగునీటికి ఇబ్బందులు పడుతున్నట్లు గ్రామస్తులు శుక్రవారం జగనన్న సురక్ష కార్యక్రమానికి హాజరైన కొండపి నియోజకవర్గ ఇన్‌చార్జి వరికూటి అశోక్‌బాబుకు సమస్యను వివరించారు. సొంతూరి ప్రజలకే నీళ్లివ్వలేకపోతున్నాడని ఎద్దేవా చేశారు. దీనిపై స్పందించిన వరికూటి అధికారులతో మాట్లాడి సత్వరమే సమస్య పరిష్కరించాలని చెప్పారు. పంచాయతీ వారు ఇదే విధానం కొనసాగిస్తూ ప్రజలను ఇబ్బంది పెడితే ట్యాంకర్లతో నీరు అందించాలని స్థానిక వైఎస్సార్ సీపీ నాయకులు దామచర్ల అనిల్, దామచర్ల బుజ్జికి సూచించారు.

వైఎస్సార్ జయంతి ఇలా..

కనిగిరి రూరల్: దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి జయంతి శనివారం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే కార్యాలయ ప్రతినిధి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. శనివారం ఉదయం 9గంటలకు స్థానిక చెక్‌పోస్టు వద్ద గల వైఎస్సార్ విగ్రహానికి నివాళి, అనంతరం కేక్ కటింగ్ కార్యక్రమంలో ఎమ్మెల్యే, టీటీడీ పాలక మండలి సభ్యుడు బుర్రా మధుసూదన్ యాదవ్ పాల్గొంటారని తెలిపారు. గార్లపేట రోడ్డులోని వైఎస్సార్ విగ్రహానికి, చింతలపాలెంలోని వైఎస్సార్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించి, తదనంతరం స్థానిక ప్రభుత్వ ఆస్పత్రిలోని రోగులకు, పండ్లు రొట్టెలు పంపిణీ ఎమ్మెల్యే చేతుల మీదుగా జరుగుతుందన్నారు.

బోర్డు సూచనలు పాటించాలి

కనిగిరి రూరల్: పొగాకు రైతులు బోర్డు అధికారుల సూచనలు, సలహాలు పాటించి అధిక లాభాలు పొందాలని పొగాకు బోర్డు ఈడీ అద్దంకి శ్రీధర్‌బాబు అన్నారు. ఏపీ ప్రభుత్వం ఒత్తిడి మేరకు పెనాల్టీ లేకుండా అదనపు ఉత్పత్తుల కొనుగోలు కేంద్రాన్ని కనిగిరి టుబాకో బోర్డులో శుక్రవారం ప్రారంభించారు. రాష్ట్రంలో 11 పొగాకు కేంద్రాల్లో అదనపు పొగాకు ఉత్పత్తి కొనుగోళ్లు జరుగుతున్నాయని, కనిగిరి, కలిగిరి, డీసీపల్లిలో కేంద్రాలు నిలిచి ఉన్నందున.. వాటిని తిరిగి ప్రారంభించినట్లు చెప్పారు. బోర్డు కార్యదర్శి డీ వేణుగోపాల్, రీజనల్ మేనేజర్ లక్ష్మణ్ రావు, సూపరింటెండెంట్ పీకే వీర భద్రారావు, ఎస్‌జీవో బీ కోటేశ్వరరావు, కాసు వెంకటేశ్వరరెడ్డి, బ్రహ్మారెడ్డి, శ్రీనివాసుల రెడ్డి, పాతిరెడ్డి రాజారెడ్డి వెంకటస్వామి, సుబ్బయ్య పాల్గొన్నారు. కాగా టుబాకో కేంద్రంలో శుక్రవారం మొత్తం 430 బేళ్ల వేలానికి వచ్చినట్లు అధికారులు తెలిపారు.

కేసు నమోదు

పీసీపల్లి: ప్రభుత్వ కార్యక్రమంలో ఘర్షణలకు దిగిన ఇరువర్గాలపై ఎస్సై నాగేశ్వరరావు బైండోవర్ కేసు నమోదు చేశారు. వెంగళాయపల్లిలో శుక్రవారం జగనన్న సురక్ష కార్యక్రమం జరిగింది. కాగా గ్రామానికి చెందిన టీడీపీ నాయకుడు నీలం వెంకటేశ్వర్లు తన ఇంటి నుంచి వచ్చే డ్రైనేజీ వాటర్‌ను ఇరుపక్కల ఇళ్లమీద తరలించేవాడు. దీంతో వాగ్వాదాలు చోటు చేసుకొనేవి. శుక్రవారం మద్యం తాగి అక్కడకు హాజరైన ఇరుపక్కల వారిపై దూషణలకు దిగాడు. నీలం వెంకటేశ్వర్లు, నాగబాబు, ఇసాక్, యోహాను తదితరులపైన కేసులు నమోదు చేశారు.